# లగ్జరీ అపార్ట్‌మెంట్ కొన్న స్టార్ హీరో..

తమిళ స్టార్ హీరో, ఒకప్పుడు తన స్టైల్ తోనే యువతుల మనసులు కొల్లగొట్టిన నటుడు మాధవన్ ఇప్పుడో లగ్జరీ అపార్ట్‌మెంట్ కొన్నాడు. దీని విలువ ఏకంగా రూ.17.5 కోట్లు కావడం విశేషం.లగ్జరీ అపార్ట్‌మెంట్ కొన్న స్టార్ హీరో.. ఫొటోలు వైరల్.. ధర తెలిస్తే షాకే..

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ప్రముఖ నటుడు ఆర్ మాధవన్ ఇటీవల ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో కొత్త రెసిడెన్షియల్ ప్రాపర్టీని కొనుగోలు చేశాడు. సేకరించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ప్రకారం మాధవన్ ఈ ఆస్తిని రూ.17.5 కోట్లకు కొనుగోలు చేశాడు. ఈ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఏకంగా 4182 చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు పార్కింగ్ ఏరియాలతో ఉండటం విశేషం.

మాధవన్ ప్రాపర్టీ ఎలా ఉందంటే?ఈ ప్రాపర్టీ సిగ్నియా పెర్ల్ లో ఉంది. ఇదొక లగ్జరీ అపార్ట్‌మెంట్లను సెలబ్రిటీలు, వ్యాపారవేత్తల కోసం అందించే భవన సముదాయం. ఈ ప్రాజెక్ట్ లగ్జరీ లైఫ్ స్టైల్ కు అనుగుణంగా ప్రీమియం సౌకర్యాలు, ఫీచర్లను అందిస్తుంది. జులై 22న ఖరారు చేసిన సేల్ డీడ్ కు రూ.1.05 కోట్ల స్టాంప్ డ్యూటీ, రూ.30 వేల



రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్లు స్క్వేర్ యార్డ్స్ తెలిపింది. సంపన్న బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ప్రాంతంలో మాధవన్ కొత్త అపార్ట్ మెంట్ ఉంది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) ముంబైలోని అత్యంత శక్తివంతమైన, ప్రతిష్ఠాత్మక ఏరియాల్లో ఒకటిగా నిలుస్తోంది. రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్ సినిమాతో దర్శకుడిగా పరిచయమైన ఆర్ మాధవన్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. శశికాంత్ దర్శకత్వంలో నయనతార, సిద్ధార్థ్ జంటగా తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా టెస్ట్ లో అతడు నటిస్తున్నాడు.మాధవన్ బిజీ బిజీఈ మధ్యే మాధవన్ సైతాన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో అతడు నెగటివ్ రోల్ పోషించాడు. అజయ్ దేవగన్, జ్యోతిక కూడా ఈ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీలో అతని పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఒకప్పుడు లవర్ బాయ్ గా తమిళ, తెలుగు ఇండస్ట్రీలలో పేరు సంపాదించిన మాధవన్.. తర్వాత బాలీవుడ్ లోనూ త్రీ ఇడియట్స్ లాంటి సినిమాలతో నిలదొక్కుకున్నాడు.మాధవన్ మీడియావన్ గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ నిర్మించే రెండు సినిమాలకు ఓకే చెప్పడం విశేషం. ఇక లండన్ నేపథ్యంలో మిత్రన్ ఆర్ జవహర్ దర్శకత్వం వహిస్తున్న ఒక ఫ్యామిలీ డ్రామా, కృష్ణకుమార్ దర్శకత్వం వహిస్తున్న భారతీయ ఇంజనీర్ గోపాలస్వామి దొరైస్వామి నాయుడు బయోపిక్, కరణ్ సింగ్ త్యాగి డైరెక్ట్ చేస్తున్న సి.శంకరన్ నాయర్ బయోపిక్ లో సహాయక పాత్ర, స్వాతి సింఘా డైరెక్షన్ లో ఓ సైన్స్-ఫిక్షన్ చిత్రం 'జి' లో అతను కనిపించనున్నాడు.



# ఈవారం ఓటీటీల్లోకి తెలుగులో 5 సినిమాలు..
## ఒకే ప్లాట్?ఫామ్?లో మూడు



ఓటీటీల్లో తెలుగులో సినిమాలు చూడాలనుకునే వారికి ఈ వారం ఐదు ఆప్షన్లు కొత్తగా వచ్చేస్తున్నాయి. ఇందులో మూడు స్ట్రెట్ తెలుగు సినిమాలు కాగా.. రెండు డబ్బింగ్?లో వచ్చాయి.ఈవారం ఓటీటీల్లోకి తెలుగులో 5 సినిమాలు.. ఒకే ప్లాట్?ఫామ్?లో మూడుఓటీటీల్లో కొత్త కంటెంట్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తుంటారు. ముఖ్యంగా సినిమాల కోసం నిరీక్షిస్తుంటారు. ఓటీటీల్లో తెలుగులో సినిమాలు చూడాలని అనుకుంటున్న వారి కోసం కొత్తగా ఈ వారం ఐదు చిత్రాలు వచ్చేస్తున్నాయి. వీటిలో రెండు డబ్బింగ్?లో అందుబాటులోకి వచ్చాయి. ఐదింట మూడు చిత్రాలు ఆహా ఓటీటీ ప్లాట్?ఫామ్?లో ఎంట్రీ ఇచ్చాయి. ఈ వారం తెలుగులో ఓటీటీల్లోకి వచ్చేస్తున్న సినిమాలు ఏవో ఇక్కడ చూడండి.రాజుయాదవ్జిగెటప్ శ్రీను హీరోగా నటించిన రాజుయాదవ్ చిత్రం ఈ వారంలోనే జూలై 24వ తేదీన ఆహా ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు వచ్చేసింది. కామెడీ ఎమోషనల్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కించారు దర్శకుడు కృష్ణమాచారి కే. ముఖం ఎప్పుడూ నవ్వుతూ ఉండే డిజార్డర్ చుట్టూ ఈ కథను రాసుకున్నారు. రాజుయాదవ్ చిత్రంలో గెటప్ శ్రీను సరసన అంకిత ఖారత్ హీరోయిన్?గా చేశారు. ఈ మూవీ మే 24వ తేదీన థియేటర్లలో రిలీజ్ అయింది. రెండు నెలల తర్వాత ఆహాలో స్ట్రీమింగ్?కు వచ్చేసింది.యేవమ్జిహీరోయిన్ చాందినీ చౌదరి మెయిన్ రోల్ చేసిన యేవమ్ చిత్రం నేడు (జూలై 25) ఆహా ఓటీటీలోనే స్ట్రీమింగ్?కు వచ్చేసింది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా ఈ మూవీ రూపొందింది. ఈ చిత్రానికి ప్రకాశ్ దంతులూరి దర్శకత్వం వహించారు. వశిష్ట సింహా, జై భరత్ రాజ్, అషు రెడ్డి కూడా కీరోల్స్ చేశారు. జూన్ 14న థియేటర్లలో రిలీజైన యేవమ్ చిత్రం సుమారు 40 రోజుల తర్వాత ఆహా ఓటీటీలో అడుగుపెట్టింది.భరతనాట్యంకామెడీ థ్రిల్లర్ 'భరతనాట్యం' మూవీ జూలై 27వ తేదీన ఆహా ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు రానుంది. ఈ చిత్రంలో సూర్య తేజ అయిలే, మీనాక్షి గోస్వామి ప్రధాన పాత్రలు పోషించారు. దొరసాని ఫేమ్ డైరెక్టర్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. భరతనాట్యం చిత్రం ఏప్రిల్ 5వ తేదీన థియేటర్లలో రిలీజ్ అయింది. తక్కువ బడ్జెట్?తో వచ్చిన ఈ మూవీకి మిక్స్ టాక్ వచ్చింది.శాకాహారిజికన్నడ సినిమా 'శాకాహారి'కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. థియేటర్లలో ఈ చిత్రం మంచి వసూళ్లు రాబట్టింది. రంగాయన రఘు, గోపాల్ కృష్ణ దేశ్?పాండే ఈ మూవీలో ప్రధాన పాత్రలు పోషించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16వ తేదీన శాకాహారి చిత్రం థియేటర్లలో కన్నడలో రిలీజ్ అయింది. ఆ తర్వాత మే 24న అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలోకి కన్నడలో వచ్చింది. అయితే, ఈ వారం జూలై 24న శాకాహారి సినిమా తెలుగు డబ్బింగ్?లోనూ అందుబాటులోకి వచ్చింది. తెలుగు వెర్షన్?ను కూడా ప్రైమ్ వీడియో తీసుకొచ్చింది. ఈ చిత్రానికి సందీప్ సుంకడ్ దర్శకత్వం వహించారు.కోకోజిరజిషా విజయన్?, మమితా బైజూ లీడ్ రోల్స్ చేసిన ఖోఖో అనే మలయాళం చిత్రం 2021లో థియేటర్లలో రిలీజ్ అయింది. ఈ స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇప్పుడు తెలుగులో అందుబాటులోకి వచ్చింది. ఈటీవీ విన్ ఓటీటీలో నేడు (జూలై 25)

ఈ చిత్రం స్ట్రీమింగ్?కు అడుగుపెట్టింది. పాఠశాలలో విద్యార్థినులతో ఖోఖో జట్టును తయారు చేసి వారిని తీర్చిదిద్దడం చుట్టూ ఈ మూవీ తిరుగుతుంది. ఈ చిత్రానికి మలయాళంలో ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు ఖోఖో మూవీ తెలుగులో ఈటీవీ విన్?లో చూసేయవచ్చు.

# బిగ్?బాస్ 8 కోసం నాగార్జునకు భారీ రెమ్యూనరేషన్..


బిగ్?బాస్ 8 సీజన్ త్వరలో రానుంది. ఈ సీజన్?కు కింగ్ నాగార్జున రెమ్యునరేషన్ బాగా పెరిగిందని తెలుస్తోంది. ఈ సీజన్?కు ఆయన ఎంత తీసుకుంటున్నారంటే..బిగ్?బాస్ తెలుగు 8వ సీజన్ రెడీ అవుతోంది. ఈ సీజన్?పై ఇటీవలే స్టార్ మా అధికారికంగా ప్రకటించింది. లోగోను కూడా రివీల్ చేసింది. దీంతో ఈ కొత్త సీజన్ కోసం బిగ్?బాస్ ఫ్యాన్స్ చాలా నిరీక్షిస్తున్నారు. ఇన్ఫినిటీ ఫన్ అంటూ స్టార్ మా అప్పుడే హైప్ క్రియేట్ చేస్తోంది. బిగ్?బాస్ 8వ సీజన్?కు కూడా కింగ్ నాగార్జున హోస్ట్ చేయనున్నారు. అయితే, గత సీజన్?తో పోలిస్తే ఈ నయా సీజన్?కు ఆయన రెమ్యూనరేషన్ భారీగా పెరిగిందనే సమాచారం బయటికి వచ్చింది.రెమ్యూనరేషన్ ఇదే..బిగ్?బాస్ తెలుగు 8వ సీజన్ కోసం నాగార్జున ఏకంగా రూ.30కోట్ల రెమ్యూనరేషన్ తీసుకోనున్నారని తెలుస్తోంది. 7వ సీజన్ కోసం రూ.20కోట్లను నాగ్ అందుకున్నారు. అయితే, ఈ కొత్త సీజన్ కోసం రూ.10కోట్లు అధికంగా రూ.30కోట్లను తీసుకుంటున్నారని సమాచారం చక్కర్లు కొడుతోంది. టీవీ షోకు ఈ స్థాయిలో రెమ్యూనరేషన్ పెంచేయడం సినీ సర్కిళ్లలో హాట్?టాపిక్?గా మారింది.బిగ్?బాస్ తెలుగు 7వ సీజన్?లో హోస్టింగ్?లో కింగ్ నాగార్జున దుమ్మురేపేశారు. దూకుడుగానే వ్యవహరించారు. తప్పు చేసిన సమయాల్లో కంటెస్టెంట్లను గట్టిగానే నిలదీశారు. అంతకు ముందులా కాకుండా సీజన్ 7లో దూకుడైన స్వభావంతో హోస్ట్ చేసి ప్రేక్షకులను నాగార్జున మెప్పించారు.



బిగ్?బాస్ 8వ సీజన్?లోనూ అదే జోష్ కొనసాగిస్తారని ప్రేక్షకులు ఆశిస్తున్నారు.ప్రారంభం ఎప్పుడు?బిగ్?బాస్ తెలుగు 8వ సీజన్ ప్రారంభం ఎప్పుడు అనేది ఉత్కంఠగా మారింది. ఆగస్టు చివరి లేకపోతే సెప్టెంబర్ మొదటి వారం ఈ షో మొదలవుతుందనే అంచనాలు ఉన్నాయి. సెప్టెంబర్ రెండో వారం అని కూడా వినిపిస్తోంది. త్వరలోనే డేట్?ను ప్రకటించనుంది స్టార్ మా. అప్పటి వరకు ఈ విషయంలో సస్పెన్స్ కొనసాగనుంది.బిగ్?బాస్ సీజన్ 8లో కంటెస్టెంట్లు ఎవరనేది కూడా ఆసక్తికరంగా ఉంది. ప్రముఖ కమెడియన్ అలీ సోదరుడు ఖయ్యూం, యూట్యూబర్లు బంచిక్ బబ్లూ, అనీల్ గీలా, కమెడియన్ యాదమ రాజు, నటి సోనియా సింగ్, కుమారి ఆంటీ, యాంకర్ రితూ చౌదరి, నటుడు ప్రభాస్ శీను, కమెడియన్ యాదమరాజు పేర్లు వినిపిస్తున్నారు. మరికొందరు కూడా ఈ సీజన్లో పాల్గొంటారంటూ రూమర్లు వస్తున్నాయి. అదే అధికారికంగా సమాచారం బయటికి రాలేదు.నాగార్జున లైనప్శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నాగార్జున ప్రస్తుతం కుబేర సినిమా చేస్తున్నారు. తమిళ స్టార్ ధనుష్ ఈ మూవీలో హీరోగా నటిస్తున్నారు. నాగ్ ఓ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జోరుగా సాగుతోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్?గా నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి వచ్చిన నాగార్జున ఫస్ట్ లుక్ ఆసక్తిని కలిగించింది. చుట్టూ కరెన్సీ నోట్లు ఉన్న ట్రక్?ల మధ్య వర్షంలో గొడుగు పట్టుకొని ఈ లుక్?లో నాగార్జున కనిపించారు. బంగర్రాజు ఫేమ్ కల్యాణ్ కృష్ణతో మరో మూవీకి నాగార్జున ఓకే చెప్పారని టాక్ ఉంది. త్వరలోనే షూటింగ్ మొదలవుతుందని తెలుస్తోంది. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్, దర్శకుడు లోకేశ్ కనకరాజ్ కాంబినేషన్?లో రూపొందుతున్న కూలి చిత్రంలోనూ.

# ప్రేమంటే ఎగతాళి.. గూస్‌బంప్స్ తెప్పిస్తోన్న రక్షిత్ ఆపరేషన్ రావన్ ట్రైలర్

'పలాస 1978' ఫేం రక్షిత్ నటిస్తోన్న తాజా చిత్రం ఆపరేషన్ రావణ్ ఇప్పటికే విడుదల చేసిన మూవీ లుక్‌తోపాటు ఆపరేషన్ రావణ్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది. తాజాగా వెంకట సత్య డైరెక్ట్ చేస్తున్న ఆపరేషన్ రావన్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.ఓ యువతిని గొలుసులతో కట్టివేయబడి ఉండగా.. వెళ్లు.. దాని చేతులు నరికెయ్.. కత్తి తీసుకో.. దయా, జాలి చూపొద్దు చేతులు నరికెయ్ అంటూ సాగుతున్న డైలాగ్స్‌తో షురూ అయింది ట్రైలర్. నీకో కథ చెబుతా విను..అనగనగా ఒక రాజకుమారి.. ప్రేమంటే ఎగతాళి అనే సంభాషణలు సినిమా



రివేంజ్ డ్రామా నేపథ్యంలో ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తున్నాయి. రక్షిత్ మరో ఇంట్రెస్టింగ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు ట్రైలర్ చెబుతోంది.మీ ఆలోచనలే మీ శత్రువులు.. అనే ట్యాగ్‌లైన్‌తో ఇంటెన్సివ్‌గా, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ఇప్పటికే గ్లింప్స్ తో చెప్పేశాడు డైరెక్టర్. హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీని జులై 26న రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో మలయాళ భామ సంగీర్తన విపిన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పలాసలో కీలక పాత్రలో నటించిన సింగర్, యాక్టర్, మ్యూజిక్ డైరెక్టర్ రఘు పోషిస్తున్నాడు.

# రవితేజ మిస్టర్ బచ్చన్ రెప్పల్ డప్పుల్ లిరికల్ వీడియో సాంగ్ అదిరిందంతే



మాస్ మహారాజా రవితేజ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం 'మిస్టర్ బచ్చన్' . హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్‌మ మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే లాంచ్ చేసిన మిస్టర్ బచ్చన్ ఫస్ట్ సింగిల్ సితార్ సాంగ్ నెట్టింట సూపర్ రెస్పాన్స్‌తో మిలియన్లకుపైగా వ్యూస్ రాబడుతూ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది.

మరోవైపు సెకండ్ సింగిల్ రెప్పల్ డప్పుల్ సాంగ్ ప్రోమో కూడా వైరల్ అవుతోంది.ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం రెప్పల్ డప్పుల్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. రవితేజ, భాగ్య శ్రీ బోర్సే కాంబోలో ఊరమాస్‌గా సాగుతూ మాస్ మహారాజా అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతోంది. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను అనురాగ్ కులకర్ణి, మంగ్లీ పాడారు. మిస్టర్ బచ్చన్ టైటిల్ పోస్టర్‌లో మాస్ మహారాజా అమితాబ్ లుక్‌లో కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తున్నాడు.ఈ మూవీకి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. రవితేజ బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్‌బచ్చన్‌కు వీరాభిమాని అని తెలిసిందే. మాస్ మహారాజా తాజా చిత్రానికి మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ చిత్రంలో కథానుగుణంగా రవితేజ బిగ్ బీ అభిమానిగా కనిపించనున్నాడని సమాచారం.

# విజయ్ దేవరకొండ 12లో బుట్టబొమ్మ బ్యూటీ..
## ఇంతకీ పాత్ర ఏంటో మరి

విజయ్ దేవరకొండ నటిస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ కాప్ డ్రామా ప్రాజెక్ట్ వీడీ 12 . జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో రవితేజ నటిస్తోన్న మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. తాజాగా మరో భామ ఈ సినిమాలో నటించే అవకాశం కొట్టేసిందన్న వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది.రావణాసుర, బుట్టబొమ్మ, ఇంటింటి రామాయణం సినిమాల్లో మెరిసిన టీవీ సీరియల్ నటి నవ్యస్వామి కీలక పాత్రలో నటిస్తున్నట్టు ఓ వార్త ఫిలిం నగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. ఇంతకీ ఈ భామను ఎలా చూపించబోతుడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా అధికారిక ప్రకటన జారీ చేస్తారేమో చూడాలి.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. త్వరలోనే వీడీ 12 ఫస్ట్ లుక్ లాంచ్ చేయనున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. విజయ్ దేవరకొండ అండ్ టీంపై ప్రస్తుతం శ్రీలంకలో వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఇప్పటికే ఓ వార్త తెరపైకి వచ్చింది. ఈ సినిమా 2025లో థియేటర్లలో సందడి చేయనుంది.



%ఎణ%12 చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. పాపులర్ మలయాళ టెక్నీషియన్ గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. విజయ్ దేవర కొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. దీంతోపాటు టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వంలో 14 చేస్తుండగా.. మరోవైపు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా ఇచ్చేశాడు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana. RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com